
సుందర్‌లాల్ నహతా సమర్పించు
విజయలక్ష్మి పిక్చర్స్
రామచిలుక
కలర్
నిర్మాత:
శ్రీకాంత్ నహతా
దర్శకత్వం:
సింగీతం శ్రీనివాసరావు
సంగీతం:
సత్యం

కథా సంగ్రహం ....

కొన్ని జీవితాలు, ఎందుకో, కొవ్వొత్తులలాగా, పరులకోసం కరిగిపోతై, చందనపు చెక్కలా అరిగిపోతై. రామలక్ష్మికూడా అలాటి పిల్లే. ఆమె మంత్రసాని పనిచేస్తుంది పల్లెటూరిలో. ఆమె హస్తవాసి మంచిదని మునసబు గారూ పట్నపు ఆసుపత్రులుండగా ఆమె చేతే కోడలికి కాన్పు చేయిస్తారు. రామలక్ష్మి అక్కగారింట్లోనే వుంటోంది. ఆమె సంపాదనతో అక్క ఇల్లు గడుపుతోంది. బావ వరదయ్య త్రాగుబోతు. అప్పారి సినిమా టెంటులో గేటుదగ్గర వుంటాడు. టెంటు యజమాని కామరాజు కొంచెం తిరుగుబోతు. అతనికి కుంటెనగాడి పనిచేస్తాడు వరదయ్య.

శివుడు రామలక్ష్మికి కొంచెం దూరపు చుట్టం. ఆమెమీద మనసు. కానీ రామలక్ష్మికి అతనిమీద మనసులేదు.

అప్పారి బడికి వెంకటేశ్వర్లు పంతులుగా వచ్చాడు. పట్నంలో పెరిగిన అతనికి రామలక్ష్మి పరిచయమైంది. ఏటి నీటిలో జలకాలాడించటం, మొక్కజొన్న కండెలు తినిపించటంతో పాటు మరింత దగ్గరయ్యారు. వెంకటేశ్వర్లుకి ఒక వెయ్యి రూపాయలు ధరావతు కడితే ఉద్యోగ మిస్తామని ఎడ్వర్టైజ్‌మెంటు వచ్చింది. రామలక్ష్మి తాను దాచుకున్న వెయ్యి ఇచ్చి పంపింది.

ఊళ్ళో కోడి పందాలు వచ్చినై. శివుడు, వరదయ్య పందాలు కాయుతున్నారు. శివుడి కోడి గెలిస్తే రామలక్ష్మి నిచ్చి పెళ్ళిచేస్తానన్నాడు వరదయ్య. శివుడే గెలిచాడు. వరదయ్య చెప్పినా రామలక్ష్మి ఒప్పుకోలేదు. శివుడు పంచాయితి పెట్టించాడు. పంచాయితీలో వరదయ్యకు ఆమెను పందెం కాసే హక్కులేదని, రామలక్ష్మికి శివుడుమీద మనసు లేదని తేలిపోయింది. శివుడే తన ఫిర్యాదు రద్దుచేసుకున్నాడు. మీరు నచ్చినవారినే పెళ్ళిచేసుకోమని దీవించాడు.

పట్నంలో కంపెనీవాళ్ళు మోసగాళ్ళని తేలి డబ్బుపోయి, వెంకటేశ్వర్లు తిరిగివచ్చాడు. ఆ డబ్బు పోయిందని తనకు దిగులులేదని, నువ్వు దిగులు పడవద్దనీ చెప్పింది రామలక్ష్మి.

మునసబుగారమ్మాయి పద్మ, సెలవలకు ఇంటికి వచ్చింది. ఆమె కాలక్షేపానికి పత్రికలు, పుస్తకాలూ తెప్పించుకుంటుంది. ఊసుపోని వెంకటేశ్వర్లు ఆమెనడిగి పుస్తకాలు తెచ్చుకునేవాడు. పద్మ వెంకటేశ్వర్లును ప్రేమించింది.

మునసబు ఈ విషయం తెలుసుకుని వెంకటేశ్వర్లు తల్లితో పెళ్ళిసంబంధం మాట్లాడటానికి వెళ్ళాడు. వెంకటేశ్వర్లుకి పెళ్ళికాని అక్క వుంది. డబ్బులేక పెళ్ళి చేయలేకపోయాడు. మునసబు కావల్సిన డబ్బుయిచ్చి 'మీ పిల్ల పెళ్ళి చేసుకోండి – మా పిల్లను చేసుకోండి' అన్నాడు. తల్లి ఎగిరి గంతేసింది. అక్కకోసం రామలక్ష్మిమీద మనసున్నా వెంకటేశ్వర్లు త్యాగం చేశాడు. పద్మకు రామలక్ష్మి చిననాటి స్నేహితురాలు. పరిస్థితులు అర్థం చేసుకున్న రామలక్ష్మి – పద్మకు వెంకటేశ్వర్లుకీ తానే దగ్గరుండి పెళ్ళి జరిపించింది.

రామలక్ష్మిమీద కామరాజు కన్ను పడింది. వరదయ్యను డబ్బుతో కొనేశాడు. కామరాజుభార్యకు తొంటిలో నొప్పులొచ్చాయని అబద్దాలుచెప్పి రామలక్ష్మిని టెంటుకు పంపించాడు. రామలక్ష్మి కామరాజు చెయ్యివిరిచి బుద్ధిచెప్పివచ్చింది. నిజం తెలిసిన తర్వాత అక్క వరదయ్యను ఇంట్లోనుంచి గెంటివేసింది. కాలం దొర్లి పోతోంది .... తొలి కానుపుకు వస్తానన్న పద్మ మూడేళ్ళ బిడ్డతో వచ్చింది. పుత్రుడు రామలక్ష్మికి అనుకూలమైనాడు. ఆమెకు మొహంచూపడం ఇష్టంలేక రాలేదని చెప్పాడు వెంకటేశ్వర్లు. ఆమెను నచ్చినవాడ్ని పెళ్ళాడమన్నాడు. ఆమె నవ్వేసింది. ఆమె ఇచ్చిన వెయ్యి రుపాయలు రెండువేలుగా ఇవ్వబోయాడు; తాను చేసినవన్నీ వడ్డీతో తిర్చగలిగితే అలాగే ఇవ్వమంది. ఆ కరుణామయి సన్నివేశంలో చీలిన మనసులు ఒక్క క్షణం చేరువైనై. మనసులు నిగ్రహించుకుని వేరైపోయాయి. వరదయ్య వారికి రంకులుకట్టి పంచాయితీ పెట్టించాడు. శివుడు ఇది కామరాజు కల్పన అని నిరూపించాడు. పంచాయితి కామరాజుకు గ్రామ బహిష్కారం విధించింది.

ఆ అక్కసుతో కామరాజు వెంకటేశ్వర్లు కొడుకుని అపహరించాడు. పుత్రవాడు కావాలంటే రామలక్ష్మి శీలం తనకు అప్పగించాలని కబురు చేశాడు. రామలక్ష్మి వెళ్ళింది. రామలక్ష్మి, కామరాజు పెనుగులాటలో పుత్రుడు తప్పించుకుని టెంటులో దూరాడు, పుత్రుణ్ణి కామరాజు దొంగిలించాడని తెలిసి వెంకటేశ్వర్లు టెంటుకు వచ్చాడు – దైవ ఘటన వల్ల టెంటుకు నిప్పంటుకుంది!

పుత్రవాడేమైనాడు? కామరాజుకు ఏ శిక్ష పడింది? రామలక్ష్మి ఏం చేసింది? వెండితెరమీద చూడండి.

.... పాటలు ....

పాట 1 — రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : ఎస్. జానకి

రామచిలకా పెళ్ళికొడుకెవరే
మాఘమాసం మంచిరోజు
మనువాడే పెళ్ళికొడుకెవరే
ఏటిలాంటి వయసు ఎల్లువైన వయసు
ఎన్నెలంటి వన్నెచూసి ఎవరొస్తారో
తుళ్ళిపడకే ....
తుళ్ళిపడకే కన్నెపువ్వా తుమ్మెదెవరో రాకముందే
ఈడుకోరే తోడుకోసం గూడువెతికే కన్నెమొలకా
॥రామచిలకా॥

ఊరుదాటే చూపు చూపుదాటే పిలుపు
ఆరుబైటా అందమంతా ఆరబోసేనే
గోరువంకా ....
గోరువంకా దారివంకా కోరుకున్న జంటకోసం
ఆశలెన్నో అల్లుకున్న అంతలోనే ఇంతటిలుకా ....
॥రామచిలకా॥

పాట 2 — రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : యస్, జానకి

లలిలాలిలాలో...
నా మామయ్య.... వస్తాడంట..
మామయ్య వస్తాడంట...
మనసిచ్చి పోతాడంట....
మరదల్ని మెచ్చి మరుమల్లె గుచ్చి
ముద్దిచ్చి పోతాడంట
ఆ ముద్దులు పోయేదెట్టా ....
నా బుగ్గలే ఎరుపెక్కెనే -
ముగ్గేసిన మునుసిగ్గుతో మొగ్గేసిన తొలిసిగ్గులా

వడుబోడు నవ్వాడంటే
పగలంతా వెన్నెల్లంటా ....
పలువల్లె వచ్చి మరదల్లె ముంచి వాటేసుకుంటాడంట –
అట్టే పైటేసుకుంటానంట ॥మామయ్య వస్తాడంట॥
కల్లోకివచ్చి కన్నుకొట్టాడే కన్నెగుండెల్లో చిచ్చుపెట్టాడే
గుండెల్లో నాకు ఎండల్లు కాసె
కన్నుల్లో నేడు వెన్నెల్లు కురిసె వన్నెల్లు తడిసె
మేనెల్ల మెరిసె

పసువారే పందిళ్ళంట – కళ్ళంటే కౌగిళ్ళంట
మురిసింది ఒళ్ళు ఆ మూడుముళ్ళు ఎన్నాళ్ళకేస్తాడంట
ఇంకెన్నాళ్ళ కొస్తాడంట ॥మామయ్య వస్తాడంట॥
కళ్యాణవేళ సన్నాయి మోగ
కన్నె అందాలే కట్నాలు కాగ ....
మనసిచ్చినోడు మనువాడగానే
గోరింక నీడ యీ చిలకమ్మ పాడే – చిలకమ్మ పాడే ॥
ఇంటల్లుడౌతాడంట ఇంక నాయిల్లు వాడేనంట
మదిలోని వాడు గదిలోకి వస్తే ....
కన్నీరు గావాలంట ... అదే ....
పన్నీరై పోవాలంట ॥మామయ్య వస్తాడంట॥

పాట 3 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : సుశీల, బృందం

అక్కమ్మ, చుక్కమ్మ, పెద్దక్క, చిన్నక్క,
రంగమ్మ మంగమ్మ పెళ్ళి పేరంటానికి రండి
సువ్వీ....సువ్వీ....సువ్వీ....సువ్వీ చుట్టాల సురభి
పెళ్ళి పందిరి మంచి సందడి రండీ చేరండీ
అమ్మి అమ్మన్నలాలో అంతారారండీ
పెళ్ళి పేరంటమండీ మళ్ళీ రాదండీ
మాఘమాసం మంచి ముహూర్తం మా యింటి కళ్యాణం
పద్మావతి వెంకటేశ్వరుల పెళ్ళి వైభోగం ....
ఇల్లా అలికితే పండుగకాదు వల్లులు తీర్చండి
రంగవల్లులు తీర్చండి
పెళ్ళి పనులకు పిలుపులుందవు చేతులు కలపండి
అంతా చేతులు కలపండి

దంచే పడతుల వంపూ సొంపూ
విసిరే నెలతుల విరుపూ మెరుపూ
కన్నెల కిలకిల గాజులు గలగల
పసిపాటలకే పల్లవండీ ॥అమ్మో అమ్మన్నలాలో॥
రాజనాల ధాన్యాలు .... విందు
భోజనాలకు నైవేద్యాలు
దంపి గుండిగల నింపండి
పండి వార్పడం మనవంతండీ
చిత్రాన్నాలూ పరమాన్నాలూ
కరకరలాడే గారెలు బూరెలు
వడ్డంటున్నా వడ్డించండి
మారు వడ్డనకు మళ్ళీరండి ॥అమ్మో అమ్మన్నలాలో॥
మగువ జన్మకు మంగళసూత్రం
మాయని తీయని వరమండీ
ఏడు జన్మల అనుబంధానికి ఏడు అడుగులు
నడవాలండీ ....
మూడు పువ్వులు ఆరుకాయలై
నూరేళ్ళు వర్ధిల్లండి.... ॥అమ్మో అమ్మన్నలాలో॥

పాట 4 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : ఎస్. జానకి

కళ్యాణ వేళ సన్నాయి మోగ
కన్నె అందాలే కట్నాలు కాగ
మనసిచ్చినోడు మనువాడగానే
గోరింక నీడ ఈ చిలకమ్మ పాడే చిలకమ్మ పాడే
ఇంటల్లుడౌతానంట
ఇంక నా యిల్లు వాడేనంట
మదిలోని వాడు గదిలోకి వస్తే
కన్నీరు రావాలంట, అదే
పన్నీరు పోవాలంట

పాట 5 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, యస్.జానకి

ఆ....ఆ....ఆ....ఆ....ఆ .. ఆ....
రామచిలక పెళ్ళికొడుకెవరే

మాఘమాసం మళ్ళీరాదు మనువాడే వెళ్ళకాదురెవరే
ఏరులాంటి వలపు ఎల్లువైన వగపు
వెన్నెలంతా ఏటిపాలై ఎదురీదేనా ....
తుమ్మెదెవరో ....
తుమ్మెదెవరో రాకముందే తుళ్ళిపడిన కన్నెపువ్వా
ఈడుకోరే తోడులేక కుములుతున్న ప్రేమమొలక
రామచిలక॥

గొంతులోని పిలుపు గుండెలోని వలపు
తీగతెగిన రాగమల్లె మూగపోయెనా ....
గోరువంక ....
గోరువంక దారివంక వెన్నెలంతా తెల్లవారే
పూతలోనే రాలిపోయే పులకరింత ఎందుకింక
॥రామచిల॥

పాట 8 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : యస్. జానకి

గూడు చీకటి గువ్వ వెన్నెలా
గుండెలు గువ్వలగూళ్ళు
ఈ గుండెలుగువ్వల గూళ్ళు
గోదారొడ్డున కలిసిన చేతులు
కట్టిన పిచ్చుక గూళ్ళు
అవి కట్టని దేవుడిగుళ్ళు
ముద్దులు ముప్పైవేళ్ళు
ఆశలు అరవై ఏళ్ళు
కలలుగనే కన్నులలోనా వెన్నెల కొనావెళ్ళు
ఆ కలలే కరిగి వెన్నెలచెరిగి వచ్చే కన్నీళ్ళు
ఏళ్ళా కోళ్ళా ఏడ్చే కళ్ళకు నవ్వే అలవాళ్ళు
ఎత్తే జన్మలు ఏడు
వేసే ముళ్ళు మూడు
నవ్వులకైనా నవ్వులు నేర్పేవాడే నాతోడు
ఈ చల్లని చెలిమి తియ్యని కలిమి నాదే ఏనాడు
చీకటి గూడు వెలుగుల మేడు - నవ్వే ఈనాడు ...

కళాభినేత్రి కుమారి వాణిశ్రీ, రంగనాథ్, చంద్రమోహన్, ఫటాఫట్ జయలక్ష్మి, కాంతారావు
నిర్మల, రావు గోపాలరావు, రాధా కుమారి, రావి కొండలరావు, మణిమాల
సుధ, సాక్షి రంగారావు, బేబి రాణి

సాంకేతిక నిపుణులు

కథ – పంజు అరుణాచలం
మాటలు – సముద్రాల జూనియర్
పాటలు – వేటూరి సుందరరామమూర్తి
ప్లేబాక్ – పి.సుశీల, యస్. జానకి, బాలసుబ్రహ్మణ్యం
మేకప్ – కుప్పుస్వామి, చిరంజీవిరావు, పిచ్చుమణి
దుస్తులు – బాబ్జీ
స్టూడియో – వాహిని, ప్రసాద్
ఔట్‌డోర్ ఎక్విప్‌మెంటు – చంద్రా ఎంటర్‌ప్రైజెస్
స్టిల్స్ – వెల్లస్వామి
పబ్లిసిటీ – బాబు
పబ్లిసిటీ ఇన్‌ఛార్జి – ఎ. ఆర్. అనంతరామన్
ప్రెస్ రిలేషన్స్ – శ్రీకృష్ణ

నిర్మాత :
శ్రీకాంత్ నహతా

స్టంట్ – రాఘవులు
కలర్ ప్రాసెసింగ్ – జెమినీ కలర్ లేబొరేటరీ
ప్రొడక్షన్ కంట్రోలర్ – ఎస్.మణి, ఎస్.ఆర్.కె.మూర్తి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ – కె. యర్. యస్. కాశి
అసోసియేట్ డైరెక్టర్స్ – కె. వి. కృష్ణయ్య బి. ఏ.
సి. హెచ్. కృష్ణారావు 'పూర్ణప్రజ్ఞ'
కెమెరామెన్ – కుమార్, చంద్రమోహన్, కన్నన్
కళ – బి. సూర్యకుమార్
ఎడిటింగ్ – డి. వెంకటరత్నం
సంగీతం – సత్యం
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ – ఎస్.వి. శ్రీకాంత్ B Sc.

దర్శకత్వం :
సింగీతం శ్రీనివాసరావు